teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 143 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 16 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఐపీఎల్ మినీ ఆక్షన్‌కు ముందు ఆటగాళ్ల జాబితా విడుదల

రోహిత్, కోహ్లి, ధోనీ తమతమ జట్లలోనే కొనసాగింపు
అర్జున్ టెండూల్కర్, మొహమ్మద్ షమీ, సామ్ కర్రాన్‌పై దృష్టి




07

## తెలంగాణ హైకోర్టులో ఇందిరమ్మ ఇల్లుకై రిట్ పిటిషన్

### అధికారుల అన్యాయానికి కోర్టు మెట్లెక్కిన మహిళ




### పేదల బతుకులపై "చట్టబద్దత లేని" ఆదేశాల పెత్తనం



- ఎమ్మెల్యే ఆదేశాల పేరుతో లబ్ధిదారురాలి ఇల్లు నిలిపివేత
- ఆర్టీఐ దరఖాస్తుకు ఎంపీడీఓ సమాధానం..!
- కాళ్లరిగేలా తిరిగినా కనుకరించని అధికారులు
- వార్త కథనాలకు సైతం స్పందించని పెద్దధికారులు..!
- పథకాలు ప్రజలకు కాదా.. పార్టీ కార్యకర్తలకేనా..?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బాధితురాలు సుమలత
- ప్రజల్లో చర్చకు దారితీస్తున్న భూపాలపల్లి జిల్లాలోని ఘటన

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద లబ్ధిదారురాలైన జవ్వాజి సుమలత తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. తనకు మంజూరు అయిన ఇల్లు నిలిపివేయబడిన నేపథ్యంలో న్యాయపోరాటం ప్రారంభించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన జవ్వాజి సుమలత (భర్త రమేష్) పేరుతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పత్రాన్ని ఎలాంటి చట్టబద్ధమైన కారణం లేకుండా నిలిపివేశారని ఆరోపించారు.



02



### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై
## స్పీకర్ విచారణ

- తెల్లం వెంకట్రావు, సంజయ్‌లను ప్రశ్నించిన స్పీకర్ గడ్డం ప్రసాద్
- మరికొందరు ఎమ్మెల్యేల విచారణకు రంగం సిద్ధం
- నేడు వివరణ ఇవ్వనున్న కడియం శ్రీహరి, దానం నాగేందర్

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శనివారం తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో విచారణ జరిగింది. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, సంజయ్ లను స్పీకర్ గడ్డం ప్రసాద్

మిగతా 2 లో




### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై
## ఏసీబీ మెరుపు సోదాలు

- భారీగా నగదు, బంగారం, ఆస్తుల పత్రాలు స్వాధీనం
- ఏకకాలంలో 11 కార్యాలయాల్లో 23 బృందాల తనిఖీలు
- 13 మంది సబ్ రిజిస్ట్రార్ల ఇళ్లలో సోదాలు
- లెక్కలేని రూ. 2.51 లక్షల నగదు స్వాధీనం
- పని చేయని సీసీ కెమెరాలను గుర్తించిన అధికారులు
- అవకతవకలపై నివేదిక సమర్పనకు ఏసీబీ సన్నద్ధం

02



### బెట్టింగ్ యాప్‌ల కేసులో
## సీఐడీ దర్యాప్తు వేగం

- రానా దగ్గుబాటి, విష్ణు ప్రియ విచారణ
- ఒప్పందాలు, చెల్లింపులపై అధికారుల ప్రశ్నలు
- 29 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదు

.. వివరాలు 2లో




## తప్పుడు వాదన ఖండించిన ప్రభుత్వం

ఐఏఎఫ్ విమానాల క్రాష్‌లపై పాకిస్తాన్ ప్రచారం నకిలీది
ఎలక్ట్రానిక్ జోక్యం వాదనను తోసిపుచ్చిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్

.. వివరాలు 2లో

### ఫాంహౌస్‌లో కేసీఆర్, కేటీఆర్
## కీలక భేటీ

- జూబ్లీహిల్స్ ఓటమి, కవిత విమర్శలపై సమాలోచనలు
- ఉపఎన్నిక ఓటమికి కారణాలపై కేసీఆర్‌తో సుదీర్ఘ చర్చ
- కవిత విమర్శలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ కు వెళ్లారు. అక్కడ కేసీఆర్ తో కీలకంగా సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి, అందుకు గల కారణాలపై కేసీఆర్ తో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల

మిగతా 2 లో



### గూగుల్ మ్యాప్స్‌లో మెట్రో రైలు రియల్ టైమ్
## సమాచారం

- సమయాలు జీటీఎఫ్ఎస్ ఫార్మాట్‌లో విడుదల
- త్వరలో మెట్రో, బస్సు ప్రయాణాలకు ఒకే ప్లాట్‌ఫారమ్
- రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో రైలు రాకపోకల సమయాలు ఇకపై గూగుల్ మ్యాప్స్‌లో రియల్ టైమ్‌గా కనిపిస్తాయని తెలంగాణ సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మెట్రో సేవలకు

మిగతా 2 లో

### బీఆర్ఎస్‌కు సోషల్ మీడియానే ఉంది..
## క్యాడర్ లేదు

### కేటీఆర్‌పై కవిత సంచలన విమర్శలు

- కేటీఆర్ ఇప్పటికైనా వాస్తవ ప్రపంచంలోకి రావాలి
- బీఆర్ఎస్ క్యాడర్ తమతో టచ్‌లో ఉన్నారని స్పష్టీకరణ
- హరీష్‌రావు ఫాంహౌస్‌కై ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పు
- పెద్ద రైతుల కోసం చిన్న రైతులను బలిచేస్తున్న బీఆర్ఎస్
- హరీశ్ బినామీలతో సీఎంకు సంబంధాలున్నాయన్న కవిత
- తీవ్ర ఆరోపణలు చేసిన జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియాలో హైప్ క్రియేట్ చేసుకుని గెలుస్తున్నామని సంబరపడిపోయిన బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల ఫలితాలు గట్టి షాక్ ఇచ్చాయి. ఆ పార్టీ తీరును కల్వకుంట్ల కవిత



మిగతా 2 లో



## మేడారం భక్తుల కోసం ప్రత్యేక బస్సులు

### హనుమకొండ నుండి నేటి నుంచి సేవలు

- ముందస్తు మొక్కుల ప్రయాణికులకు అందుబాటులో సేవలు
- మేడారం బస్సుల్లో మహాలక్ష్మి పథకం అమలు
- ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో సేవలు

05

### కమిషనర్ సజ్జనార్ పేరుతో
## నకిలీ ఫేస్‌బుక్ ఖాతా


- స్నేహితుడికి వలవేసి రూ.20 వేలు స్వాహా
- నకిలీ ఖాతాలపై స్పందించవద్దు
- అధికారుల పేర్లతో వచ్చే రిక్వెస్ట్‌లను నమ్మకండి
- పౌరులను హెచ్చరించిన సజ్జనార్
- సైబర్ మోసాలపై 1930 హెల్ప్‌లైన్‌కు రిపోర్ట్ చేయాలని సూచన



04

# తెలంగాణ హైకోర్టులో "ఇందిరమ్మ ఇల్లుకై రిట్ పిటిషన్"





హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారురాలైన జవ్వాజి సుమలత తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. తనకు మంజూరు అయిన ఇల్లు నిలిపివేయబడిన నేపథ్యంలో న్యాయపోరాటం ప్రారంభించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన జవ్వాజి సుమలత (భర్త రమేష్) పేరుతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పత్రాన్ని ఎలాంటి చట్టబద్ధమైన కారణం లేకుండా నిలిపివేశారని ఆరోపించారు.

**ఎందుకు నిలిపివేశారో అడిగితే సమాధానం లేదు**

సుమలత తెలిపిన వివరాల ప్రకారం తాను పలుమార్లు స్థానిక ఎంపీడీవో, జిల్లా పరిషత్ సీఈఓ మరియు జిల్లా కలెక్టర్ ని కలిసి నా ఇల్లు మంజూరు పత్రాన్ని ఎందుకు నిలిపివేశారో అని వివరణ కోరినా, ఎవరూ సరైన సమాధానం ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి నిజం**

తరువాత జవ్వాజి సుమలత సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం అధికారులను వివరణ కోరారు. దీనికి లభించిన లిఖితపూర్వక సమాధానంలో స్థానిక "ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు" ఇల్లు మంజూరు ఐన తర్వాత ప్రొసీడింగ్ కాపీని నిలిపివేశామని స్థానిక ఎంపీడీవో జి. రాంప్రసాద్ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా తెలియజేశారని సుమలత వెల్లడించారు.

**చట్టపరమైన పోరాటం ప్రారంభం**


తన నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగదని భావించిన సుమలత, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో భారత న్యాయ సంహిత చట్టం, భారత రాజ్యాంగ పరిధిలో, ఉద్యోగుల నియామవాళి ల కింద ఎంపీడీవోపై ఫిర్యాదు చేశారు. అయితే స్థానిక పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, ఆమె రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీని కూడా ఆశ్రయించారు. అక్కడనుంచీ కూడా స్పందన రాకపోవడంతో, చివరికి సుమలత తప్పక తెలంగాణ హైకోర్టు తలుపులు తట్టారు.

**ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన పిటిషన్**

జవ్వాజి సుమలత వేసిన రిట్ పిటిషన్ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజలలో చాలామంది "ఇందిరమ్మ ఇళ్లు నిజంగా ప్రజలకోసమేనా? లేక రాజకీయ ఆదేశాలకోసమా?" అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నిరుపేదల న్యాయం కోసం సుమలత చేసిన ఈ న్యాయపోరాటం రాష్ట్రంలో చట్టపరమైన అవగాహనకు నాంది కావచ్చని పలువురు సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

**హైకోర్టు నుండి న్యాయస్ఫూర్తి పునరుద్ధరణపై ఆశలు**

సుమలత తన పిటిషన్‌లో.. స్థానిక ఎంపీడీవోపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, నిలిపివేసిన ఇల్లు మంజూరు పత్రాన్ని తిరిగి అమలు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అన్యాయం మరెవరికి జరగకుండా చూడాలని హైకోర్టును కోరారు.



## న్యాయం కోసం నా చివరి శ్వాస వరకు పోరాడతాను

సుమలత తీన్మార్ దినపత్రికతో మాట్లాడుతూ..

"ఇది నా కోసం మాత్రమే కాదు.. నాలాంటి వేలాది నిరుపేదల కోసం చేస్తున్న పోరాటం. ప్రభుత్వ పథకాల సద్వినియోగం కాకుండా, రాజకీయ ఆదేశాలకోసం నిరుపేదల హక్కులు, బతుకులను తుంచివేస్తూ.. ఎప్పటికీ చీకట్లోనే బందించేలా వ్యవహారిస్తున్న అధికారులను కోర్టు వదిలిపెట్టదు. వార్త పత్రికలో, వివిధ మాధ్యమాలలో నాకు జరిగిన అన్యాయం తెలియచేయబడిన కనీసం పిలిచి అడిగిన అధికారి గానీ.. అధికార పార్టీ ప్రతినిధి గానీ లేనేలేరు.. ఇక్కడే అర్థం ఐపోతున్నది.. నాకు పూర్తి స్థాయిలో అన్యాయం జరిగిందని, నేను న్యాయం కోసం నా చివరి శ్వాస వరకు పోరాడతాను," అని భావోద్వేగంతో తెలిపారు.



# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ



మొదటి పేజీ తరువాయి

పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నించారు. ఎమ్మెల్యే కేపీ వివేక్ తరపు న్యాయవాదులు తెల్లం వెంకట్రావును క్రాస్ ఎగ్జామినేషన్ చేయగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తరపు లాయర్లు సంజయ్ ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు.

ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డిలను శుక్రవారం విచారణ చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలే యాదయ్యల విచారణ అక్టోబర్ 1వ తేదీనే పూర్తవ్వగా, అక్టోబర్ 4న గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిల విచారణ పూర్తయింది. అప్పటి నుంచి మిగతా ఆరుగురు ఎమ్మెల్యేల విచారణ వాయిదా పడుతూ వచ్చింది. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ లు స్పీకర్ నోటీసులకు వివరణ ఇవ్వాల్సి ఉంది. వీరిద్దరినీ నేడు విచారణ చేయనున్నట్లు సమాచారం.

# బెట్టింగ్ యాప్‌ల కేసులో సీఐడీ దర్యాప్తు వేగం

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో సీఐడీ దర్యాప్తు వేగం పెరిగింది. ఈ కేసులో భాగంగా శనివారం టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి, యాంకర్ విష్ణు ప్రియలు సిట్ విచారణకు హాజరయ్యారు. వేర్వేరుగా ఇద్దరి స్టేట్‌మెంట్లను రికార్డు చేసినట్లు తెలిసింది. సుమారు గంటపాటు సాగిన విచారణలో అధికారులు యాప్‌ల ప్రచారానికి సంబంధించిన ఒప్పందాలు, చెల్లింపులు, ప్రమోషన్ విధానాలపై రానాను ప్రశ్నించినట్లు సమాచారం. రానా 2017లో బెట్టింగ్, గేమింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినట్లు సమాచారం. స్కిల్ బేస్డ్ గేమ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశానని ఇప్పటికే రానా సీఐడీకి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ కేసులో ఇటీవల ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, సిరి హనుమంతు తదితర సినీ ప్రముఖుల స్టేట్‌మెంట్లు సిట్ రికార్డు చేసిన విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ యాప్‌ల పెరుగుతున్న నిర్వాకాలపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేశారు. కాగా, హైదరాబాద్, సైబరాబాద్ పోలీసుల వద్ద నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ముందుకు సాగుతున్న ఈ దర్యాప్తులో టాలీవుడ్‌కు చెందిన మొత్తం 29 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదు అయ్యాయి. విజయ్ దేవరకొండ, రానా, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి లు ఈ జాబితాలో ఉన్నారు.

# తప్పుడు వాదన ఖండించిన ప్రభుత్వం

న్యూ ఢిల్లీ, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలియని ఎలక్ట్రానిక్ జోక్యం కారణంగా రెండు గంటల్లోనే మూడు భారత వైమానిక దళం విమానాలు కూలిపోయాయని పాకిస్తాన్ అనుకూల హ్యాండిల్ చేసిన తప్పుడు వాదనను ప్రభుత్వం తోసిపుచ్చింది. పిబ్ యొక్క ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఈ వాదనను నకిలీదిగా ప్రకటించింది మరియు ఇది సాధారణ శిక్షణా మిషన్ సమయంలో కూలిపోయిన ఐఏఎఫ్ శిక్షణ విమానం అని భారత వైమానిక దళం అధికారికంగా స్పష్టం చేసిందని తెలిపింది. పౌర ఆస్తులకు ఎటువంటి నష్టం జరగలేదని ఐఏఎఫ్ ఇంకా పేర్కొంది. అటువంటి తప్పుడు సమాచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు దానిని నమ్మడానికి లేదా పంచుకోవడానికి ముందు అధికారిక వనరుల నుండి ధృవీకరించాలని ప్రభుత్వం పౌరులను కోరింది.

# మేడారం భక్తుల కోసం ప్రత్యేక బస్సులు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): మేడారం మహజతర నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించుకున్న భక్తుల కోసం ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి హనుమకొండ నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులను నడిపించేలా ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. హనుమకొండ బస్టాండ్ నుంచి ప్రతిరోజు ఉదయం 6.10, 7.00, 8.00, 9.00, మధ్యాహ్నం 12.10, 1.00, 1.40, 14.30బీ రాత్రి 8.30గంటలకు మేడారానికి బస్సులు బయలుదేరనున్నాయి. ఇక మేడారం నుంచి ఉదయం 5.45, 9.45, 10.15, 11.15, మధ్యాహ్నం 1.10, సాయంత్రం 4.00, 5.00, 5.30, 6.00 గంటలకు బస్సులను హన్మకొండకు నడిపేలా ఏర్పాట్లను చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం ఉంది. పల్లెవెలుగు బస్సు ఛార్జీలు పెద్దలకు రూ.130, పిల్లలకు రూ.80గా ఖరారు చేశారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో పెద్దలకు రూ.180, పిల్లలకు రూ. 110గా ఛార్జీలను వసూలు చేయనున్నారు.






# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ మెరుపు సోదాలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మెరుపు సోదాలను జరిపింది. శుక్రవారం జరిగిన ఈ సోదాల్లో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 13 మంది సబ్ రిజిస్టార్ ఇండ్లలో కూడా సోదాలు జరిపిన ఏసీబీ బ్రుందాలు బంగారం ఆభరణాలు, ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకుని వాటిని పరిశీలిస్తుంది. ఈ సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో చోటు చేసుకున్న లోపాల పై ప్రభుత్వానికి రిపోర్టును అందించేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం శుక్రవారం ఏసీబీ కి చెందిన దాదాపు 23 టీంలు ప్రత్యేకంగా ఏర్పాటు అయ్యి మొత్తం 11 సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఏక కాలంలో సోదాలను జరిపారు. గండిపేట్, శేరిలింగంపల్లి, మేడ్చల్, నిజామాబాద్ టౌన్, జహీరాబాద్, మిర్యాలగూడ, వనపర్తి, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాల్ పల్లి, వైరా సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు గంటల తరబడి తనిఖీలు చేశారు. తనిఖీల సమయంలో అనుమతి లేని 60 మంది డాక్యుమెంట్ రైటర్ లు, 19 ప్రైవేటు వ్యక్తులు కార్యాలయాల్లో తచ్చాడుతున్నట్లు ఏసీబీ టీం లు గుర్తించాయి. అదే విధంగా కార్యాలయాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదని అధికారులు గుర్తించారు. లెక్కలేని 2.51 లక్షల రూపాయాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 299 రిజిస్టర్ డాక్యుమెంట్‌లు సంబంధిత యజమానులకు డెలివరీ చేకుండా కార్యాలయాల్లోనే పెట్టుకున్నట్లు అధికారులు గుర్తించారు.

13 మంది సబ్ రిజిస్టార్ అధికారుల ఇండ్లలో కూడా ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా సోదాలు జరిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టార్ అధికారుల ఇండ్ల నుంచి భారీగా బంగారం ఆభరణాలు, నగదు, ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించిన విచారణ కొనసాగుతుందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఈ మెరుపు సోదాల్లో వెలుగుచూసిన అవకతవకలు, లోపాలు, ఇంకా ఇతర అంశాలకు సంబంధించిన అంశాలపై ఒక నివేదికను తయారు చేసి చర్యల కోసం ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు ఏసీబీ అధికారులు శనివారం తెలిపారు.

# గూగుల్ మ్యాప్స్‌లో మెట్రో రైలు రియల్ టైమ్ సమాచారం

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన సమగ్ర డేటాను ప్రభుత్వం ఓపెన్, స్టాండర్డ్ జీటీఎఫ్ఎస్ ఫార్మాట్‌లో విడుదల చేయడంతో ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. ఓపెన్ డేటా తెలంగాణ పోర్టల్–హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ సంయుక్తంగా సిద్ధం చేసిన పూర్తి జీటీఎఫ్ఎస్ డేటాసెట్‌లో మూడు కారిడార్లు, 118 స్టేషన్లు, వారానికి 6,958 ట్రిప్‌ల వివరాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. జీటీఎఫ్ఎస్ విశిష్టత ఏంటంటే మెట్రో షెడ్యూల్‌లో మార్పులు, ఆలస్యాలు జరిగితే అవి ఆటోమేటిక్‌గా గూగుల్ మ్యాప్స్, ఇతర యాప్‌లతో సమకాలీకరణ అవుతాయని దీంతో ప్రయాణికులు రియల్ టైమ్ రైలు రాకపోకల సమాచారం, మార్గాలు, స్టేషన్ వివరాలు వేగంగా తెలుసుకోగలరని ఆయన తెలిపారు. హైదరాబాద్ నగర రవాణాలో ఇది ఒక పెద్ద మైలురాయి. ప్రజలకు మరింత సౌకర్యాన్ని అందించే కీలక నిర్ణయం అని శ్రీధర్ బాబు అన్నారు. ఈ ఓపెన్ డేటా ఆధారంగా డెవలపర్లు కొత్త ప్రయాణ ప్రణాళిక యాప్‌లు, యాక్సెసిబిలిటీ టూల్స్ రూపొందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌లో టీఎస్ఆర్టీసీ నడిపే బస్సుల కోసం 50,807 వారాంత ట్రిప్‌లు, 5,920 స్టాప్‌లను కలిగిన జీటీఎఫ్ఎస్ డేటాసెట్ కూడా పూర్తికావచ్చిన



దశలో ఉందని మంత్రి తెలిపారు. అది విడుదలైన తర్వాత మెట్రో–బస్సు ప్రయాణాల కోసం ఒకే ప్లాట్‌ఫారమ్‌లో సమగ్ర మార్గనిర్దేశం లభ్యం కానుంది. దీంతో ఫస్ట్–మైల్, లాస్ట్–మైల్ కనెక్టివిటీ మెరుగవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో డేటా ఆధారిత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్యలు అనుసంధానమై ఉన్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. దేశంలో ఢిల్లీ తర్వాత రెండో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం మూడు కారిడార్లలో సుమారు 69 కిలోమీటర్లపాటు నడుస్తోందని తెలిపారు.

## ఫాంహౌస్‌లో కేసీఆర్, కేటీఆర్ కీలక భేటీ

మొదటి పేజీ తరువాయి

కవిత తాజాగా కేటీఆర్, హరీష్ రావులపై చేసిన విమర్శలను కూడా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, వాటిపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. కవిత చేసిన విమర్శలపై ఇంతవరకూ కేటీఆర్, హరీష్ రావు స్పందించలేదు. కేసీఆర్ తో భేటీ అనంతరం అయినా కేటీఆర్ ఈ విషయంపై స్పందిస్తారా అని బీఆర్ఎస్ నేతలు ఎదురుచూస్తున్నారు. అలాగే పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తలతో మంగళవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమావేశమై జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమికి గల కారణాలపై చర్చించనున్నారు. ఇక రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ దశలవారిగా పర్యటించనున్నట్లు కేటీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.

